www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 9 సెప్టెంబర్ 2023

రైతులతో నర్సరీ అసోసియేషన్ సభ్యుల సమావేశం

ప్రజాశక్తి- కడియం

రైతు సమస్యలు తెలుసుకునేందుకు దామిరెడ్డి పల్లి, మాధవరాయుడు పాలెం, మురముండ, దుళ్ల రైతులతో సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ పాలకవర్గ సభ్యులు శుక్రవారం సమావేశమయ్యారు. దామిరెడ్డిపల్లి దేవి గుడి వద్ద అసోసియేషన్ పాలకవర్గ అధ్యక్షులు మల్లు పోలరాజు ఆధ్వర్యంలో డైరెక్టర్ గాజుల రత్తయ్య ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో నర్సరీ రైతుల సమస్యలపై చర్చించారు. నూతన పాలక వర్గ సభ్యులను రైతులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో దామిరెడ్డిపల్లి పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ ముద్రగడ జెమీ, అసోసియేషన్ సెక్రెటరీ గాథ నాగేశ్వరరావు, ట్రెజరర్ తాడాల బాలమురళీకృష్ణ, జాయింట్ ట్రెజరర్ జంగా సుబ్బారావు, పిఆర్ఒ గరగ నాగేశ్వరరావు, కన్వీనర్ అడ్డగర్ల రమేష్, డైరెక్టర్లు గాజుల రతయ్యా, పిల్లా శ్రీనివాస్, కొండేపూడి నాగు, నర్సరీ రైతులు పాల్గొన్నారు.

ఎమ్‌డియు ఆపరేటర్ల గగ్గోలు

చాలీచాలని ఆదాయంతో అవస్థలు
గుదిబండగా వెహికల్ ఇన్సూరెన్స్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఇంటింటికీ రేషన్ కార్యక్రమంలో భాగంగా నిత్యావసర సరుకులను ప్రజలకు అందిస్తున్న ఎమ్‌డియు ఆపరేటర్లు ఆర్థిక ఇబ్బందులతో గగ్గోలు పెడుతున్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో కొచ్చిన తర్వాత ప్రతిష్టాత్మకంగా ఇంటింటికి రేషన్ ప్రారంభించిన విషయం విధితమే. నూతన విధానం అమలు చేసి మూడేళ్లు గడుస్తున్నా నేటికీ విమర్శలు వినిపిస్తూనే ఉన్నాయి. ఇంటింటికీ రేషన్ కాస్తా వీధి చివర రేషన్లగా మారిందనే విమర్శలున్నాయి. ప్రభుత్వం వాహనాలకు నిఘా కెమెరాల ఏర్పాటు చేసి పర్యవేక్షణ పెంచింది. అయితే ఈ వాహనాల ద్వారా సరుకులు పంపిణీ చేస్తున్న ఎమ్‌డియు ఆపరేటర్లకు నిరాశను మిగిల్చింది. ఓవైపు చాలీచాలని వేతనాలు మరోవైపు రోజురోజుకీ పెరుగుతున్న పని ఒత్తిడి మొత్తం మీద రేషన్ బండ్లు తమకు గుదిబండల మారాయని ఎమ్‌డియు ఆపరేటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్‌డియు ఆపరేటర్లలో అత్యధికమంది అధికార పార్టీకి చెందిన వారే ఉన్నారనే ఆరోపణలు సైతం ఉన్నాయి. అయితే అటువంటి వారు సైతం తాజా పరిణామాలపై పెదవి విరుస్తున్నారు. ఒక్కొక్కరుగా అసంతప్తిని వ్యక్తం చేస్తున్నారు.

సమస్యల సుడిలో ఆపరేటర్లు

రేషన్ బియ్యాన్ని కార్డుదారులకు నేరుగా ఇంటికే అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం డోర్ టూ డోర్ పథకాన్ని 2022 జనవరి 22న లాంఛనంగా ప్రారంభించింది. మొబైల్ వ్యాన్ల ద్వారా ఆయా ప్రాంతాలకు రేషన్, ఇతర నిత్యావసర వస్తువులను కార్డుదారుల ఇంటికే తీసుకెళ్లి అందించాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యం. ఈ మేరకు ఉమ్మడి జిల్లాలో సుమారు 1000 వాహనాల ద్వారా నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నారు. ఒక్కో వాహనం యూనిట్ ధర రూ.5.81 లక్షలు. సబ్సిడీ రూ.3,48,600, బ్యాంకు రుణం రూ.1,74,350 ఇచ్చింది. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, ఇబిసి కార్పొరేషన్ల ద్వారా వాహనాలను అందజేసింది. లబ్ధిదారుని వాటా రూ.58 వేలు కాగా ఒక్కొక్కరు రూ.63,200 చెల్లించారు. ప్రభుత్వం తొలుత పది రోజులు మాత్రమే పని ఉంటుందని తెలిపింది. క్షేత్రస్థాయిలో 15 రోజులు విధులు నిర్వహించాల్సి ఉంది. కొన్నిచోట్ల రేషన్ డీలర్లు సహకరించక పోవడంతో పూర్తిస్థాయిలో రేషన్ సరుకులు అందించలేని పరిస్థితి. కేవలం బియ్యం మాత్రేమ పంపిణీ చేస్తుండటంతో లబ్ధిదారులు ప్రత్యక్షంగా కనిపించే తమను విమర్శిస్తున్నారని ఎమ్‌డియు లు వాపోతున్నారు. ఇద్దరు రేషన్ డీలర్ల పని ఒక ఎమ్‌డియు ఆపరేటర్ నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు.

ఆర్థికంగా ఇబ్బందులు

డ్రైవర్‌కు రూ.21 వేల వేతనాన్ని ఇస్తున్నామని ప్రభుత్వ యంత్రాంగం చెబుతోంది. అయితే ఇప్పటికీ అత్యధిక మందికి రూ.18వేలు మాత్రమే ఇస్తున్నారని ఎమ్‌డియులు చెబుతున్నారు. హమాలీ ఖర్చు, పెట్రోల్, డీజల్, మెయింటెనెన్స ఖర్చులు తీసేస్తే కనీసం రూ.3 వేలు కూడా మిగలడం లేదని వాపోతున్నారు. పెట్రోల్ బండ్లు లీటర్ 8 కిలోమీటర్లు మాత్రమే మైలేజీ వస్తుందని తెలిపారు. పెట్రోల్ ధర రూ.109 దాటింది. ఇక హమాలీ కూలీ రూ.500 ఇచ్చినా కూడా ఎవ్వరూ ముందుకు రావడం లేదు. మరోవైపు ప్రతినెలా వేతనం మరుసటి నెలాఖరున ఖాతాలో జమ చేస్తున్నారు. దీంతో ఇఎంఐలు బకాయిలు ఉండిపోయి సివిల్ స్కోర్ నేల చూపులు చూస్తుంది. దీంతో కొత్తగా అప్పులు దొరికే పరిస్థితి కనపడటం లేదు. తాజాగా మిడ్డేమీల్స్, అంగన్‌వాడీ సెంటర్లకు రేషన్ సరుకులు తరలించే బాధ్యతను ప్రభుత్వం వీరికే అప్పగించింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆదాయం కల్పించడం లేదు. ఈ బస్తాలు మోయలేక తమకు వాహనాలు వద్దు అంటూ గతేడాది ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలువురు ఆపరేటర్లు రేషన్ వాహనాలను తిరిగి ప్రభుత్వానికి సరెండర్ చేశారు. అధికార యంత్రాంగం జోక్యంతో వారి స్థానంలో కొత్తవారిని నియమించి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. తాజా సమస్యలను చక్కదిద్దకపోతే గత పరిస్థితులు పునరావతం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి

స్టాల్స్‌ను పరిశీలిస్తున్న మంత్రి తానేటి వనిత, కలెక్టర్ మాధవీలత తదితరులు

మత్స్య ఉత్పత్తుల ఎగుమతిలో రాష్ట్రం ప్రథమం

హోం శాఖ మంత్రి తానేటి వనిత
రాజమహేంద్రవరంలో 4వ సీఫుడ్ ఫెస్టివల్ ప్రారంభం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

మత్స్య ఉత్పత్తుల ఎగుమతిలో రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని హోం మంతి తానేటి వనిత అన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక మంజీర ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో 4వ ఆక్వా అండ్ సీఫుడ్ ఫెస్టివల్‌ను మంత్రి తానేటి వనిత, కలెక్టరు డాక్టర్ కె.మాధవీలత, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ మత్స్యశాఖ ఆధ్వర్యంలో భూమి ఆర్గానిక్స్ సంస్థ సహకారంతో చేపట్టారు. సభా ప్రాంగణంలో మత్స్య ఉత్పత్తులపై ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలతో కలిసి వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి వనిత మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో మత్స్య సంపద వినియోగాన్ని పెంచేందుకు, అందుకు అవసరమైన ప్రత్యామ్నాయ మార్కెటింగ్ సౌకర్యాలను విస్తృత పరిచే లక్ష్యంతో సీఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహించామన్నారు. రాష్ట్రంలో చేపల ఉత్పత్తి ఎక్కువగా ఉందన్నారు. సరైన అవగాహన లేక పోవడంతో తక్కువుగా వినియోగం జరుగుతోందన్నారు. ప్రజల్లో ఆక్వా ఉత్పత్తుల వినియోగం పెంచాలన్నారు. ఇందుకు సంబంధించి దేశీయ మార్కెటింగ్ అభివృద్ధి చెందాల్సి ఉందన్నారు. నేటి నుంచి 10వ తేది వరకు మూడు రోజుల పాటు జరిగే ఫెస్టివల్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫిష్ ఆంధ్రా అనే బ్రాండ్‌ను మరింతగా ప్రమోట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఆక్వారంగ అభివద్ధికి సిఎం ఎంతో తోడ్పాటును అందిస్తున్నారన్నారు. ఫిష్ ఆంధ్రా ఔట్లెట్స్, మొబైల్ వాహనాలను ప్రోత్సహించి, సబ్సిడీపై అందించి ఆయా రంగాలపై ఆధారపడిన కుటుంబాలను ఆదుకుంటున్నామన్నారు. ఫిష్ ఆంధ్ర ఫిట్ ఆంధ్రా పేరుతో ప్రజలకు ఇప్పటికే మత్స్య సంపదను అందుబాటులోకి తెచ్చామన్నారు.

కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ సీఫుడ్స్ ఆరోగ్యానికి ఎంతో మంచిదన్నారు. ఫిష్ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహిస్తుందన్నారు. జపాన్, కొరియా వంటి దేశాల్లో ప్రజలు ఎక్కువగా ప్రధాన ఆహారంగా సీఫుడ్స్ తినడం వల్ల ఎక్కువ కాలం ఆరోగ్యంతో జీవిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు, ఎపి ఖాదీ బోర్డు చైర్మన్ పిల్లి నిర్మల, రుడా చైర్మన్ మేడపాటి షర్మిలారెడ్డి, భూమి ఆర్గానిక్స్ సంస్థ ప్రతినిధి రఘురామ్, మెరైన్ జెడి వివి.రావు, మత్స్య శాఖ అధికారులు వి.కృష్ణారావు, వివి.రావు, లాల్ మహ్మద్, పివి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చంటియ్యకు భారత కళారత్న అవార్డు

ప్రజాశక్తి - కడియం

శ్రీ సత్యదేవ నర్సరీ అదినేత కడియం నర్సరీ మెన్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పుల్లా చంటియ్య భారత కళారత్న అవార్డుకు ఎంపికయ్యారు. చెన్నైకి చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఆయనకు ఈ అవార్డును ప్రకటించింది. నర్సరీ రంగంలో విశేష సేవలందించిన చంటియ్య కడియం నర్సరీ మేన్ అసోసియేషన్ అధ్యక్షునిగా సుదీర్ఘ కాలం పనిచేశారు. అసోసియేషన్‌కు సొంత భవనం నిర్మించడానికి కృషి చేశారు. నిత్య శ్రామికుడైన చంటియ్య తన తండ్రి పుల్లా వెంకట్రావు స్థాపించిన శ్రీ సత్య దేవా నర్సరీ పురోగతికి సోదరులు నాగేశ్వరరావు, ఆంజనేయులతో కలిసి పాటుపడ్డారు. ఉత్తమ యాజమాన్య పద్ధతులకు చంటియ్య ఆదర్శంగా నిలుస్తున్నారు. శనివారం చెన్నైలోని భారత విద్యా భవన్ ఆడిటోరియంలో జరిగే కార్యక్రమంలో ఆయన ఈ అవార్డును అందుకోనున్నారు. ఈ సందర్భంగా కడియం నర్సరీ మెన్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లు పోలరాజు, మాజీ అధ్యక్షులు పుల్లా ఆంజనేయులు, ఇండియన్ నర్సరీ మేన్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పళ్ళ సుబ్రహ్మణ్యం, తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు.

విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి - తాళ్లపూడి

విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందించడం ఆనందంగా ఉందని మండల మానవతా శాఖ అధ్యక్షులు సాయన సుబ్బారావు అన్నారు. అన్నదేవరపేట బిసి కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే 110 మంది విద్యార్థులకు అవసరమైన సుమారు రూ.5 వేల విలువైన పుస్తకాలు, వివిధ విద్యా సామగ్రిని శుక్రవారం విద్యార్థులకు మండల మానవతా శాఖ అందించింది. ఈ కార్యక్రమంలో మానవత రీజనల్ చైర్మన్ వి.చంద్రయ్య, మండల శాఖ కార్యదర్శి దోసయ్య, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బి.శంకర్, మండల ఈసీ మెంబర్ సనపల రాజశేఖర్, పూర్వపు అధ్యక్షులు టిఎన్‌బి.గుప్త సిహెచ్.ఆంజనేయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏకలవ్యుని విగ్రహం ఆవిష్కరణ

ప్రజాశక్తి- దేవరపల్లి

దేవరపల్లి ఇందిరమ్మ కాలనీలో ఏకలవ్య యువజన సంఘం ఏర్పాటు చేసిన ఏకలవ్యుని విగ్రహాన్ని గోపాలపురం ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుభక్తిని చాటే గొప్ప ఔన్నత్యాన్ని, గురువు పట్ల వినయ విధేయతలు కలిగినట్టి వ్యక్తి ఏకలవ్యుడని అన్నారు. అలాగే మండలంలోని బుచ్చియ్యపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయం విగ్రహ ప్రతిష్టాపనలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ పరిశీలకులు గన్నమని వెంకటేశ్వరరావు, ఎంపిపి కెవికె.దుర్గారావు, జడ్‌పిటిసి సభ్యులు స్వర్ణలత, సర్పంచ్ కడిమి వీరకుమారి, ఏకలవ్య యువజన సంఘం సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

అర్జీలకు వారంలోగా పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి - గోపాలపురం

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ మాధవీలత

అర్హత కలిగిన స్పందన అర్జీలను వారంలోగా పరిష్కరిస్తామని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. శుక్రవారం గోపాలపురం ఎంపిడివో కార్యాలయంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో కలెక్టర్ మాధవీలత, ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు, జెసి తేజ్‌భరత్, సహాయ కలెక్టర్ సి.యశ్వంత్‌కుమార్, డిఆర్ఒ జి.నరసింహులు, ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, రెవెన్యూ, భూ సంబంధ, హౌసింగ్, డ్రెయినేజీ నిర్వహణ తదితర శాఖలకు సంబంధించి 130 అర్జీలను స్వీకరించామని పేర్కొన్నారు. అర్హత కలిగిన అర్జీలు వారంలోగా పరిష్కారమయ్యేలా చూడాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. వారంలోగా పరిష్కారం కాని వాటి విషయంలో సంబంధిత జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయి అధికారి సిబ్బంది వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటుందని మాధవీలత తెలిపారు. మండల స్థాయిలో జరిగే జెకెసిని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి 'జగనన్నకు చెబుదాం 1902'ను ప్రారంభించారన్నారు. అలాగే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నామన్నారు. సమస్యలను మరింత త్వరగా పరిష్కరించేందుకు మండల స్థాయి జెకెసిని నిర్వహించారన్నారు. జెసి తేజ్ భరత్ మాట్లాడుతూ మండలం జెకెసిలో వచ్చిన అర్జీలను రానున్న ఏడు రోజుల్లో పరిష్కరించేందుకు కార్యాచరణ అమలు చేయాలన్నారు. అర్జీల్లో ఎక్కువ శాతం రెవెన్యూ శాఖకు సంబంధించినవి ఉన్నాయన్నారు. వాటి పరిష్కారానికి ఆర్‌డిఒ, తహశీల్దార్లు కృషి చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఖాతాలో డబ్బులు పడలేదని అర్జీలు వచ్చాయని, వాటిని వ్యక్తిగత అర్జీలుగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పి.జగదాంబ, ఎస్‌జిటి సత్య గోవింద్, ఎ.ముఖలింగం, కె.విజయ కుమారి, జి.పరశురామ్, మండల, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సతీష్‌కు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

ఇస్రో ఉద్యోగి సతీష్‌కి ఘన స్వాగతం

ప్రజాశక్తి - సీతానగరం

చంద్రయాన్ - 3 విజయవంతంలో పనిచేసిన ఇస్రో ఉద్యోగి రఘుదేవపురం గ్రామానికి చెందిన మామిడి సతీష్‌కి గ్రామస్తులు శుక్రవారం ఘనంగా స్వాగతం పలికారు. చంద్రయాన్-3 ప్రాజెక్టులో సతీష్ టెక్నీషియన్‌గా పనిచేశారు. సతీష్ స్వగ్రామమైన రఘుదేవపురానికి రావడంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు శుక్రవారం స్థానిక శివాలయం నుంచి శ్రీవాసవి ఆలయం వరకు బాణా సంచా కాల్చుతూ, మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మామిడి మంగారావు, మామిడి చిన్నిబాబు, ఖండవల్లి జయబాబు, గ్రంధి రవి, కాకరపర్తి తిరుపతిరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షపై అవగాహన

ప్రజాశక్తి- గోకవరం

గోకవరం ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ కె.పద్మజ్యోతి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో మండలంలోని పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కిరణ్ పాల్గొని మాట్లాడారు. ఈనెల 15 నుంచి ఆరోగ్య సచివాలయం సిబ్బంది ఇంటింటికీ తిరిగి ఆరోగ్య సర్వే నిర్వహించి అనారోగ్యంతో ఉన్న వారిని గుర్తించి, అక్టోబర్3 నుంచి మండలంలో నిర్దేశించిన గ్రామాల్లో జరిగే మెడికల్ క్యాంపునకు తరలించాలన్నారు. అందరని సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ బి.గైరమ్మ, ఇఒపిఆర్‌డి ఎం.రాజేశ్వరరావు, ఆరోగ్య సిబ్బంది, మూర్తి, శంకర్, పవన్, రమణ, ఎఎన్‌ఎం, రెవెన్యూ, ఐసిడిఎస్, సచివాలయం, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నూరు శాతం ఉపాధి పనుల కల్పనకు చర్యలు

ప్రజాశక్తి - గోపాలపురం

జిల్లాలోని ఉపాధి హామీ కూలీలకు నూరు శాతం పని దినాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని డ్వామా పీడీ పి.జగదాంబ అన్నారు. శుక్రవారం గోపాలపురం ఎంపిడిఒ కార్యాలయంలో ఉపాధి హామీ చట్టం పనుల పురోగతిపై క్షేత్ర స్థాయి సిబ్బందితో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ ఏడాది జిల్లాలో 58 లక్షలు ఉపాధి హామీ పని దినాలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 37.85 లక్షల పని దినాలు కల్పించామన్నారు. జిల్లాలో ఉద్యానవన పంటలు సాగు చేసే రైతులను ప్రోత్సహించే ఉద్దేశంతో జీడి మామిడి, మామిడి, పామాయిల్ పంటలకు ప్రోత్సాహం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉద్యానవన రైతులను ప్రోత్స హించేందుకు జిల్లాలో 300 ఎకరాల లక్ష్యాన్ని పూర్తి చేశామన్నారు. ఉపాధి హామీ జాబ్ కార్డులున్న ప్రతి వేతనదారుల బ్యాంక్ అకౌంట్స్‌కి ఆధార్ కార్డు అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ఆ మేరకు క్షేత్ర స్థాయి సిబ్బంది చరయలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డ్వామా ఎపిడి పిఎస్.అప్పలరాజు, ఎపిఒ వెంకట్రావు, క్షేత్ర స్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీర్రాజు దంపతులను సత్కరిస్తున్న సర్పంచ్ తదితరులు

వీర్రాజుకు ఘన సన్మానం

ప్రజాశక్తి - చాగల్లు

రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు గ్రహీత పి.వీర్రాజును శుక్రవారం స్థానిక జడ్‌పిహెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయుల, పిఎంసి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. సర్పంచి ఉన్నమట్ల మనశ్శాంతి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు కృషికి గుర్తింపు వచ్చిందన్నారు. అవార్డు గ్రహీత పి.వీర్రాజు మాట్లాడుతూ సహచర ఉపాధ్యాయుల సహకారం, విద్యార్థులు చదువుల్లో రాణించడం, పిఎంసి, గ్రామపెద్దల సహకారం వల్లే ఈ అవార్డు వచ్చిందన్నారు. అనంతరం వీర్రాజును పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ వి.ఖాదర్‌బాబు, ఉపాధ్యాయులు ఎం.సోమరాజు, ఎన్.అరుణరాజేశ్వరి, వైస్ సర్పంచ్ మేక రాజు, ఎంపిటిసి సభ్యులు ఎస్.అర్జునుడు. ఉన్నమట్ల విజయకుమారి, ఇంటి వీర్రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

ప్రజాశక్తి - పెరవలి

పెరవలి ఐసిడిసి ప్రాజెక్టు కార్యాలయం పరిధి కాకరపర్రులోని 59, 60 నెంబర్ల అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం పోషన్ మాహ్ కార్యక్రమం నిర్వహించారు. సూపర్‌వైజర్ సిహెచ్.లక్ష్మి మాట్లాడుతూ చిరుధాన్యాల ఆవశ్యకత గురించి వివరించారు. తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలలో ఉన్న పోషకాలు గురించి తెలిపారు. గర్భిణులు, బాలింతలకు అవి చేసే మేలును, వాడే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు టి.దుర్గ, కె.బేబికుమారి, అంగన్‌వాడీ ఆయాలు డివి.సత్యవతి, ఎం.జ్యోతి ఆశ వర్కర్లు ఆర్ .శారద తదితరులు పాల్గొన్నారు

కార్టూ'నిజం'



మన జీవితాలతో.. ఆడుకుంటోంది సరిపోలేదా..?

ఓటర్ల హేతుబద్ధీకరణ చేపట్టండి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఓటర్ల హేతుబద్ధీకరణ చేపట్టాలని సహాయ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషను అధికారులను కమిషనర్, ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి కె.దినేష్‌కుమార్ ఆదేశించారు. రాజమహేంద్ర వరం సిటీ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పోలింగ్ స్టేషన్‌లో 1450 మించి ఓటర్ల ఉన్న పోలింగ్ స్టేషన్లను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు 1450 మంది ఓటర్లు మించకూడదని, అంతకన్నా ఎక్కువ ఓటర్లు ఉంటే వారిని ఇతర పోలింగ్ స్టేషన్లకు మార్పు చేయాలన్నారు. అలా మార్పు చేసేటప్పుడు ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లను విడదీయరాదన్నారు. ఓటర్ల హేతుబద్ధీకరణ అత్యంత జాగరూకతతో చేయాలని, ఎటువంటి విమర్శలకు తావివ్వరాదని, ఓటర్లను దూరంగా ఉన్న పోలింగ్ స్టేషన్లకు కాకుండా పాత పోలింగ్ స్టేషనుకు వీలైనంత దగ్గరగా ఉండాలని ఆదేశించారు. ఎకెసి కాలేజీ, బర్మాకాలనీలోని ఆర్‌సిఎస్ మిల్స్ స్కూలు, రామదాసుపేట స్కూలు, విఎల్.పురం హోమిచో డిస్పెన్సరీల్లోనిపోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. సహాయ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషను అధికారులకు,బూత్ లెవెల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిటి పవన్‌కుమార్, సహాయ సిటీ ప్లానర్ వరహాలబాబు, సూపర్‌వైజర్లు, బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

విద్యార్థి స్థాయి నుంచే చదువుతో పాటూ క్రీడల్లోనూ రాణించాలని ఉండ్రాజవరం మల్లిన వెంకటనరసమ్మ పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎం.విశ్వప్రసాద్ అన్నారు. శుక్రవారం పాఠశాలలో మండల స్థాయి ఎస్‌జిఎఫ్ ఆటల పోటీలరను ఆయన ప్రారంభించారు. పీడీ బి.స్వామి మాట్లాడుతూ అండర్-14, 17 బాయ్స్, గర్ల్స్ మండల స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో విజేతలు నియోజకవర్గ స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. నియోజకవర్గ స్థాయి విజేతలు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికవుతారన్నారు. మండలం నుంచి సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు తాడాల సాయం

ప్రజాశక్తి-కడియం



మండలంలోని కడియపుసావరంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాలకు వైసిపి మండల జెసిఎస్ కన్వీనర్ తాడాల విష్ణుచక్రవర్తి ఆర్థిక సాయం అందించారు. మాజీ సర్పంచ్ సాపిరెడ్డి సూరిబాబు, వైసిపి నాయకులు కామేష్ తదితరులు అగ్ని ప్రమాద బాధితుల ఇబ్బందులను చక్రవర్తి దష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన చక్రవర్తి బాధితులు బొబ్బనపల్లి మరియమ్మ, ముత్తాబత్తుల సూర్యనారాయణ, కొల్నాటి సత్తెమ్మ, కె.బుజ్జమ్మ కుటుంబాలకు ఆర్థిక సాయంతో పాటూ నిత్యవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జెసిఎస్ రాజమహేంద్రవరం రూరల్ కన్వీనర్ తాటికొండ విష్ణు, జ్యోతుల సుధీర్, వరగోగుల ధర్మయ్య, సాపిరెడ్డి బాబి, సేలం నరసింహ, పల్నాటి అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తేనే ప్రజల్లో గుర్తింపు

రాజానగరం : సమస్యలు పరిష్కారం చేస్తేనే ప్రజల్లో గుర్తింపు వస్తుందని టిడిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జి బొడ్డు వెంకటరమణచౌదరి అన్నారు. నామవరంలో ప్రజావేదికను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని, రహదారులు ఛిద్రంగా మారడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలోకొచ్చిన వెంటనే నూతన రహదారుల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. గ్రామాలలో ప్రతి ఇంటికీ తాగునీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జి.చంటిబాబు, కె.బాబురాయుడు, జడ్‌పిటిసి మాజీ సభ్యులు కె.రత్నం, మాజీ ఎంపిపి బత్తుల త్రిమూర్తులు, మండల కార్యదర్శి బుడ్డిగ అప్పారావు, తనకాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

హత్య కేసులో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి-అమలాపురం

ఈదరపల్లికి చెందిన పోలిశెట్టి రామకృష్ణ కిషోర్ హత్య కేసులో ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్పి శ్రీధర్ శుక్రవారం వివరాలు వెల్లడించారు. ఈదరపల్లి శ్మశానం కాలవ గట్టు వద్ద ఈనెల 1న రామకృష్ణ కిషోర్‌ను కొందరు హత్య చేశారన్నారు. ఈదరపల్లికి చెందిన బళ్ల సతీష్, అల్లవరం మండలం గూడాల గ్రామానికి చెందిన తాటికాయల శేష సుధీర్, కొప్పుల మణికంఠ, అడబాల వీరబాబు, అయినవిల్లి మండలం తొత్తరమూడికి చెందిన కోమరి లోవ శివకళ్యాణ్‌లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి ఒక కారు, రెండు బైకులు, ఇనుప రాడ్డు, సెల్ఫ్ కర్రలు, మొబైల్ ఫోను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎఎస్పి ఖాదర్‌బాషా, అమలాపురం డిఎస్పి ఎం.అంబికాప్రసాద్, అమలాపురం పట్టణ సిఐ డి.దుర్గాశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

40 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ప్రత్తిపాడు ఎస్ఇబి అధికారులు వివిధ మండలాల్లో శుక్రవారం నిర్వహించిన దాడుల్లో 40 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి ఇద్దరిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఇబి సిఐ పి.అశోక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం సమీపంలో పంట కాలువ పక్కన నిల్వ ఉంచిన 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి 30 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులో రాళ్ల శివ అనే వ్యక్తిపై కేసు నమోదు చేశారు. ఏలేశ్వరం మండలం లింగవరం కాలనీలో 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని గారా వెంకటేశ్వర్లు అనే వ్యక్తిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ నాగార్జున, కానిస్టేబుల్స్ రాంబాబు, వెంకటేశ్వరరావు, దొరబాబు, రాజు, సలాంఖాన్, జ్యోతి ఉన్నారు.

గాయపడిన యువకుని మృతి

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

నాలుగు రోజుల క్రితం రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో చికిత్స పొందుతూ శుక్రవారం ఒక యువకుడు మరణించాడు. వివరాలు ఇవి.. గత మంగళవారం రాత్రి కొత్తపల్లికి చెందిన ఇద్దరు యువకులు రవీంద్రపురం సమీపంలో ద్విచక్ర వాహనం పక్కన నిలుపుదల చేసి దుకాణం వద్దకి వెళ్లే లోపు, ఉప్పాడ నుంచి అతివేగంగా ముత్యాల నూకరాజు బైక్‌పై వచ్చి ఇద్దరి యువకులను ఢీ కొట్టాడు. దీంతో ఇద్దరు యువకుల్లో ఒకరికి ప్రమాదం తప్పింది. మరొక యువకడు తీవ్రంగా గాయపడ్డాడు. వేగంగా వచ్చిన యువకునికి కూడా గాయాలయ్యాయి. దీంతో ఇద్దరిని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. నాలుగు రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తీవ్రగాయాలైన దుబ్బాకుల మధుసూదన్ రావు (29) చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం మరణించినట్లు బంధువులు తెలిపారు. మధు మరణ వార్త విన్న కుటుంబీకులు, స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.కొత్తపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆటో ఢీకొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-రౌతులపూడి

మండలంలోని బిలవాక సమీపంలో లారీ, ఆటో ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తికి గాయాలయ్యాయి వివరాలు ఇవి.. రౌతులపూడి నుంచి తేటగుంట వైపుగా వెళుతున్న లారీ రౌతులపూడి వైపుగా వస్తున్న ఆటో ను ఢీకొన్న ప్రమాదంలో ఎస్.అగ్రహారం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పల్లా వెంకటేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వైద్య సేవల నిమిత్తం తుని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని రౌతులపూడి పోలీసులు తెలిపారు.

ఎర్రవరం రహదారిలో తృటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఏలేశ్వరం ఎర్రవరం ప్రధాన రహదారిపై ఎదురొచ్చి వాహనాన్ని తప్పించే గ్రామంలో భారీ లోడు లారీ పక్కకు ఒరిగింది. ఏలేశ్వరం ఎర్రవరం రోడ్డు ప్రక్కన పైపులైన్ ఏర్పాటు నిమిత్తం తీసిన గోతులు పూర్తిగా పూడ్చకపోవడంతో ఇటువంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏలేరు ప్రాజెక్టు నుంచి నీరు తరలించే నిమిత్తం ఏర్పాటు చేస్తున్న పైపులైన్ ప్రభుత్వం కాకినాడకు చెందిన ఓ కంపెనీకి అప్పగించి. భారీ యంత్రాలతో రోడ్డు పక్కన తవ్వి పైపులైను ఏర్పాటు చేస్తున్నారు. తిరిగి ఆ గోతిని తూతూ మంత్రంగా మట్టితో కప్పడంతో వాహనాలు దిగబడిపోవడం, తిరగబడటం వంటి సమస్యలు వస్తున్నా ఆర్అండ్‌బి అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పూర్తి పర్యవేక్షణలో పైప్ లైన్ నిర్మాణాలు చేపట్టాలని ప్రధాన రహదారి కావడంతో మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి అని పలువురు కోరుతున్నారు.

భీమేశ్వరాలయంలో రైల్వే బోర్డు డైరెక్టర్

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట పంచారామక్షేత్రం భీమేశ్వరాలయంను శుక్రవారం న్యూఢిల్లీ రైల్వే బోర్డు ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేష్ పాఠక్ బృందం సందర్శించి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ బృందానికి ఆలయ ఇఒ డి.నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో అర్చకులు వేద మంత్రాలతో స్వాగతం పలికారు. తొలుత స్వామివారికి పూజలు చేపట్టి, తదుపరి నంది మండపంలో వేద ఆశీర్వనాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ డి.నాగమల్లేశ్వరరావు, రైల్వే స్టేషన్ మేనేజరు రమేష్ పాల్గొన్నారు.

ద్రాక్షారామ ఆరోగ్య కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-రామచంద్రపురం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం.దుర్గారావు దొర ద్రాక్షారామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు, ఇతర వ్యాధిగ్రస్తులకు అందుతున్న వైద్య సేవలను, లెబరేటరీ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాల అమలు వివిధ జాతీయ కార్యక్రమాల జరుగుతున్న తీరును పరిశీలించారు. వచ్చే నెలలో నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష సంబంధించి సర్వే చేసి వ్యాధి గ్రస్తులను గుర్తించి వారిని ప్రత్యేక వైద్యశిబిరాలకు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంతి, సందీప్ నాయుడు ఎంపిహెచ్ఒ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు



హోమ్ మంత్రిని అభినందిస్తున్న ఎంఎల్ఎ

ఘనంగా హోమ్ మంత్రి పుట్టినరోజు

ప్రజాశక్తి-యానాం

పుదుచ్చేరి హోంశాఖ మంత్రి ఎ.నమశ్శివాయం పుట్టినరోజు వేడుకలను శుక్రవారం పుదుచ్చేరిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మంత్రి నమశ్శివాయంను ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. యానాం అంబేద్కర్ సర్కిల్లో బీజేపీ యానాం అధ్యక్షుడు కనకాల రాజు, గొల్లపల్లి అభిమానులు ఆధ్వర్యంలో ఆయన పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు, మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

ఘనంగా పందిరి రాట ముహూర్తం

ప్రజాశక్తి-యానాం

గణపతి నవరాత్రుల పురస్కరించుకుని యానాం కనకాలపేట రామాలయం సెంటర్లో ఈనెల 18న శ్రీ వరసిద్ధి వినాయక 15వ వార్షికోత్సవంను నిర్వహించనున్నారు. ఈ మేరకు శుక్రవారం కోన నాగేశ్వరరావు పందిరిరాట ముహూర్తం నిర్వహించారు. తొలిత వేదపండితులు పూజలు నిర్వహించారు. కమిటీ ప్రెసిడెంట్ కవల బాబులు, కమిటీ ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు తాగునీటికి అంతరాయం

ప్రజాశక్తి-యానాం

ప్రజా పనుల శాఖకు సంబంధించి టౌన్ వాటర్ వర్క్సులో నిర్వహణ పనులు జరుగుతున్న నేపథ్యంలో శనివారం తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందనిఅసిస్టెంట్ ఇంజనీరు కాళ్ళ నాగరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మెట్టకూరు, గోపాల్ నగర్, అంబేద్కర్ నగర్, కురసం పేట గ్రామాలకు మంచినీటి సరఫరా నిలిపివేస్తామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-యానాం

కాకినాడలోని మాధవపట్నం వద్ద ఉన్న 132 కెవి విద్యుత్ టవర్ మార్చుతున్న నేపథ్యంలో శనివారం యానాంలో అన్ని ప్రాంతాలకు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరు లంక కష్టారావు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్రవ్యాప్తంగా చోరీలకు పాల్పడుతున్న దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు ఎస్పి శ్రీధర్ తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. రావులపాలెం సిఐ రజనీ కుమార్, ఆత్రేయపురం ఎస్ఐ ఎస్.కిరణ్ కుమార్ ఈ నెల 7న బొబ్బర్లంక కాటన్ బ్యారేజ్ వద్ద వాహన తనిఖీల్లో భాగంగా ఒక కారుని అందులో అనుమానాస్పదంగా ఉన్న నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. షేక్ అజీజ్, యడ్ల ఉషా సూర్య వెంకట రాకేశ్, కాండ్రేగుల శ్రావణ్ కృష్ణ, మునిసాల గౌరీ మల్లేశ్వరిలే మెదటి ముగ్గురు గతంలో నేరాలు చేసి జైలుకు వెళ్లొచ్చారు. తాళం వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసుకుని కోనసీమ, కాకినాడ, అనకాపల్లి, విశాఖ, విజయనగరం జిల్లాల్లో మొత్తం 14 నేరాలు చేశారని ఎస్పి తెలిపారు. ఈ ముఠా నుంచి రెండు కార్లు, 542 గ్రాముల బంగారం, 5.5 కేజీల వెండి స్వాధీనం చేసుకున్నామని మొత్తం వీటి విలువ దాదాపు రూ.35 లక్షల వరకు ఉండవచ్చని తెలిపారు. నిందితుల అమలాపురం కోర్టుకు రిమాండ్‌కు తరలిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎఎస్పి ఖాదర్ బాషా, డిఎస్పి ఎం.అంబిక ప్రసాద్, సిఐలు రజని కుమార్, డి.దుర్గాశేఖర్‌రెడ్డి, ఎస్ఐ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

పోలీసుల అదుపులోకి దొంగల ముఠా

పెళ్లి వారింటిలో భారీ చోరీ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ఇంటిని పరిశీలిస్తున్న పోలీసులు

వేట్లపాలెంలోని ఒక పెళ్లి ఇంట్లో గురువారం రాత్రి భారీ చోరీ చోటు చేసుకుంది. సుమారు రూ.30 లక్షల విలువైన బంగారం, నగదు అపహరణకు గురైంది. ఆటోనీ బస్టాండ్ రోడ్డులోని కొత్తరు గ్రామానికి చెందిన బిక్కిన వీర వెంకట సత్యనారాయణ ఇంటిలో ఈ చోరీ జరిగింది. బాధితులు వీర వెంకట సత్యనారాయణ కుమారునికి గురువారం రాత్రి చోడవరం బైపాస్ రోడ్డులోని విజయ ఫంక్షన్ హాల్లో వివాహం జరుగుతుండగా కుటుంబీకులు, బంధువులు ఆ వివాహ కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నారు. వారు శుక్రవారం ఉదయం 6:30 గంటల ప్రాంతంలో ఇంటికి చేరుకోగా వంటగది కిటికీ తలుపులు తెరిచి ఉండడంతో ఇంటిలోనికి వెళ్లి పరిశీలించారు. బీరువాలో పెండ్లికొచ్చిన తమ కుటుంబీకులు, బంధువులు సంబంధించి పలువురి బంగారు ఆభరణాలు సుమారు 35 తులాలు లాకర్లో భద్రపరిచామని, పెళ్లి ఖర్చుల నిమిత్తం రూ.6 లక్షల నగదు ఉంచగా అవన్నీ చోరీ అయినట్లు బాధితుడు వీర వెంకట సత్యనారాయణ తెలిపారు. సిఐ కె.దుర్గాప్రసాద్ చోరీ జరిగిన గృహాన్ని పరిశీలించిగా, క్లూస్ టీం బృందం వేలిముద్రలు, ఆధారాలు సేకరించారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కాకినాడ

అగ్నిప్రమాదాలు, ప్రకతి వైపరీత్యాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆ శాఖ అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్థానిక సాలిపేట అగ్నిమాపక కేంద్రాన్ని వాకలపూడి విద్యాంజలి పబ్లిక్ స్కూలుకు చెందిన విద్యార్థులు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా కేంద్రం అధికారి, అడిషనల్ జిల్లా అగ్నిమాపక అధికారి వి.సుబ్బారావు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ప్రకతి వైపరీత్యాలు, అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, అగ్నిమాపక సిబ్బంది విధి నిర్వహణ, తదితర అంశాలపై సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారులు వైవిఎస్.సత్యనారాయణ, ఆర్.భాస్కరరావు, ఎం.చక్రపాణి పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

పచ్చదనంతోనే జీవవైవిధ్య పరిరక్షణ

పెద్దాపురం : పచ్చదనం ద్వారానే జీవవైవిధ్యం సాధ్యమవుతుందని వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కంటే వీరరాఘవరావు అన్నారు. శుక్రవారం వడ్లమూరులో వసుధకు వందనం కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం ద్వారా పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో 100 కొబ్బరి మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం తీర్చిదిద్దాలన్నారు. టెక్నికల్ అసిస్టెంట్ సుధీర్, శ్రీను, మురళి, వాయిలేటి చిన్నారావు, ఉండమట్ల గంగాధర్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకర పంటలు

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రకతి వ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన పంటలు పండించవచ్చని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. శుక్రవారం జి.రాగంపేట సచివాలయం వద్ద నిర్వహించిన ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. అనంతరం రైతులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి గవరసాన సూరిబాబు ఎంపిపి సత్యవతి, వైస్ ఎంపిపి ఠర్యాల రాజా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బండారు వీరబాబు, బంగారు కృష్ణ, కాలి అనురాధ, వైఎం.గణేశ్వరరావు, సిహెచ్‌వివి.గంగరాజు, బర్రె రామగోవింద్, త్రినాథ్, రాజు పాల్గొన్నారు.

'యువగళాని'కి ఘనస్వాగతం పలకాలి

ప్రజాశక్తి-అమలాపురం

సమావేశంలో మాట్లాడుతున్న ఆనందరావు

టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాలని అమలాపురం అసెంబ్లీ ఇంచార్జ్, మాజీ ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అల్లవరం మండలం టిడిపి కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు దెందుకూరి సత్యనారాయణరాజు అధ్యక్షతన శుక్రవారం సమావేశం జరిగింది. ఆనందరావు పాల్గొని మాట్లాడుతూ యువగళం పాదయాత్ర ఈ నెల 10న మధ్యాహ్నం 2 గంటలకు పాశర్లపూడి బ్రిడ్జి వద్ద అవతలి వైపు ప్రారంభమై వంతెన మీదుగా అమలాపురం ప్రవేశిస్తుం దన్నారు. ఈ సందర్భంలో లోకేష్‌కి ఘన స్వాగతం పలకాలని కోరారు. జిల్లాలోని పార్టీ రాష్ట్ర, జిల్లా, నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, సెక్రటరీలు, క్లస్టర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, బూత్ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు నారా లోకేష్ కి స్వాగతం పలికేందుకు భారీగా తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో సమన్వయ కమిటీ నాయకులు వేగిరాజు వెంకటరాజు, గోసంగి స్టాలిన్ బాబు, చింతా శ్రీనివాస్, కడలి వెంకటేశ్వరరావు, అడపా కృష్ణ, మండల సెక్రటరీ కొపనాతి తాతాజీ, ఆకుల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాధికారుల సూచనలతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

మాట్లాడుతున్న వ్యవసాయ సలహా మండలిజిల్లా చైర్మన్

సాగులో వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటించి సాగు చేస్తే అధిక దిగుబడులు పొందవచ్చని వ్యవసాయ సలహా మండలి జిల్లా ఛైర్మన్ మోటూరి సాయి అన్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ సలహా మండలి మండల ఛైర్మన్ మానే శ్రీను అధ్యక్షతన రైతులతో సమావేశం నిర్వహించారు. సాగులో తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులను వ్యవసాయ శాఖ ఎడిఎ, ఎంఎ షంసి వివరించారు. డ్రైన్స్,ఇరిగేషన్ తోపాటు సంబంధిత అధికారులు తరచూ వ్యవసాయ సలహా మండలి సమావేశానికి గైర్హాజరవుతున్నారని ఇకపై విధిగా వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులంతా సమావేశానికి హాజరయ్యేటట్లు చూడాలని రైతులు కోరారు. సమావేశంలో రైతు నాయకులు మారిశెట్టి పుండరీకాక్షుడు,ఆకుల వెంకట సత్యనారాయణ, రుద్రరాజు వెంకట సత్యనారాయణ రాజు,మండల వ్యవసాయ అధికారి జి.కుమార్ బాబు,ఏరువాక సైంటిస్ట్ ప్రదీప్,హెచ్ఒ,కె.చందన తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతూ పంట నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-అంబాజీపేట

పాల్గొన్న ఎడిఎ, ఎంపిపి తదితరులు

ప్రతి రైతు ఖరీఫ్ పంటతో పాటు ఉద్యాన పంటలు సాగు చేసే వారందరూ పంట నమోదు చేయించుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్‌జెవి.రా మ్మోహనరావు పిలుపునిచ్చారు. అంబాజీపేట వ్యవసాయ శాఖ కార్యాలయం నందు సలహా మండలి ఛైర్మన్ ఎంఎం.శెట్టి అధ్యక్షతన శుక్రవారం మండల సలహా మండలి సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆర్‌బికెల్లో ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని వాటిని సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎఒ సిహెచ్‌డి.విజయకుమార్, ఎఇఒ దుర్గారావు, మరియు సలహా మండలి సభ్యులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S.No.513/2020
Between:
M/s.Syndicate Bank, Since merged with canara Bank, Rep by Manager, Main Branch Innispeta, Rajahmundry ...Plaintiff
And
M/s.Vijaya lakshmi Auto Car, rep by its proprietor, Challa Koteswara Rao @ Koti, S/o.Suribabu, Hindu, Aged 41 Yrs, Business, D.No.3-975, Rama krishna Nagar, Hukumpeta, Rajamahendravaram Rural, E.G.District. ...Defendant
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్సు/నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది.11-9-2023 సంగిరం తేదీ ఉదయం 10.30 నిగిలకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
జి.ఎస్.ఎస్.మురళీమోహన్
రాజమండ్రి జి.వి.రామలక్ష్మి, అడ్వకేట్స్
తేది. 1.9.2023 రాజమండ్రి.

IN THE COURT OF THE 5th ADDL. JUNIOR CIVIL JUDGE, KAKINADA
O.S.No.1110 / 2022
Between:
Gonchala Ramamani ...Plaintiff
and
Bharatala Kannayya and another ...Defendants
To: D1: Bharatala Kannayya, S/o. known to the Plaintiff, age 45 years, Private employee, H.No.10-666, Dangupuntha, Ramanayyapeta, Kakinada
D2: Bharatala Jyothi, W/o. Kannayya, House wife, age 38 years, Private employee, H.No.10-666, Dangupuntha, Ramanayyapeta, Kakinada
పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయు చున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.15-09-2023 తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం 10.30 నిగిలకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించ బడును. (కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
V. జగన్నాధస్వామి, అడ్వకేట్
కాకినాడ, సెల్: 9848679133

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A.82/2019, I.A.83/2019, F.D.I.A.884/2019, FDP.18/2019 in O.S.496/2009
Between:
Kurupudi Savithri (Died)
Kurupudi (Kudupudi) Srinu ...Petitioner/Lr of Deceased Petitioner/Plaintiff
And
Kurupudi Venkatarao (Died)
Kurupudi Ramana and Others ...Respondents/Defendants
R8.Bokka Durga, D/o.Late Venkata rao, W/o.Rambabu, Hindu, Aged 40 Yrs, R/o.Samba Murthy Nagar, Near Ramalayam, Kakinda.
పై నెంబరు పిటీషన్‌లో 8వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్య పూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున ది.27-9-2023 సంగిరం తేదీ ఉదయం 10.30 నిగిలకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్ మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి పి.నందకిషోర్, అడ్వకేటు
తేది. 5.9.2023 రాజమండ్రి.

మహారాజశ్రీ 4వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యూడీషియల్ 1st క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు రాజమహేంద్రవరం, తూ.గో.జిల్లా.
O.S.No.174/2021
బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దానవాయిపేట, రాజమండ్రి రిప్రజెంటెడ్ బై ఇట్స్ మేనేజర్, S.A.R.C.Wing ...వాది
D1. కుంభ వెంకటేష్, తండ్రి ప్రసాద్, హిందు, వయస్సు 27 సంగిలు, డోర్‌నెం.73-7-5/3రు, సృజన రెసిడెన్సీ, శివాలయం దగ్గర, నారాయణపురం, రాజమహేంద్రవరం.
D2: శ్రీమతి కుంభ పావని, భర్త : వెంకటేష్, హిందు, వయస్సు 25 సంగిలు, డోర్‌నెం.73-7-5/3రు, సృజన రెసిడెన్సీ, శివాలయం దగ్గర, నారాయణపురం, రాజమహేంద్రవరం. ... 1 & 2 ప్రతివాదులు
పై నంబరు దావాలో 1 మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకముగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది.15-09-2023 సం.రం తేదీ ఉదయం 10.30 నిగిలకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
మద్దూరి సాయి భాస్కర్ శంకర్
రాజమహేంద్రవరం అడ్వకేట్
ది.07-9-2023 రాజమహేంద్రవరం

NAME CHANGE
I, Smt. Golla Asha Rani, W/o. Golla Ashirvadh, aged 42 years, R/o. D.No. 59-5-17, P&T Colony, Vidya nagar, Rajamahendravaram Urban, E.G.Dist., A.P., have changed My Name from **PULUSUGANTI ASHA RANI** (Old Name) to **GOLLA ASHA RANI** (New Name). Hence after all my documents and correspondence will be continue with my New Name **GOLLA ASHA RANI.**

NAME CHANGE
Dr. B.R.Ambedkar Konaseema District, Ambajipeta Mandal, Isukapudi, Turakala Doddi, Door No.1-100/2 of Vithanala Srinivasarao S/o my father' name in my Passport was mistakenly given as Vithanala Venkatarao instead of Vithanala Chinna Narasanna in my Passport. My father's real name is Vithanala Venkatarao. From now on we will name will be called be known by the Address.
VITHANALA SRINIVASARAO
S/o Venkatarao
Isukapudi
Ambajipeta Mandal
Cell: 9121752623

ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది
నేను, కుడప వీర వెంకట సుబ్రహ్మణ్య శివ సీతారామయ్య, తండ్రి: శ్రీరామచంద్రమూర్తి, కుడపవారి వీధి, పంచాయతీ వద్ద, ఉండ్రాజవరం, ఉండ్రాజవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఆం.ప్ర., అను నా పేరున ఉన్న పాస్‌పోర్టు నం. **A2866284** రు గలది ఒరిజినల్ జిరాక్స్ తీయించుటకు షాపుకు వెళు తుండగా పోయినది. దొరికినవారు పై అడ్రస్‌లోని సెల్: **9177951234** కు తెలియజేయగలరు.
కుడప వీర వెంకట సుబ్రహ్మణ్య శివ సీతారామయ్య
తండ్రి: శ్రీరామచంద్రమూర్తి
కుడపవారి వీధి, పంచాయతీ వద్ద
ఉండ్రాజవరం-534216
ఉండ్రాజవరం మండలం,
తూర్పుగోదావరి జిల్లా, ఆం.ప్ర.

ప్రకటన
నా క్లయింట్లు కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ సిటీ, ఎస్.అచ్యుతాపురం, మధురానగర్, గాంధీనగర్, డో.నెం.2-71/1రు కారురుస్తులు కొల్లాబత్తుల సమాధానం గారి కుమారుడు **కొల్లాబత్తుల విజయ కుమార్** మరియు వీరి భార్యన్నూ, గోడి సాలామాన్ రాజు గారి కుమార్తెన్నూ అయిన **గోడి (కొల్లాబత్తుల) సోని** గార్లు నాకు యిచ్చిన సంజాయిషీపై యావన్మంది లోకులకు తెలియజేయునది ఏమనగా,
నా క్లయింట్లు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ది.12-12-2012 ద.నెం.**5395/2012** (SRO సామర్లకోట) Possessory Sale Agreement-cum-GPA హోల్డరు అయిన **కందా శ్రీనివాసరావు** గారి తరపున కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం గ్రామం కాపురస్తులు బెజవాడ చంద్రరావు గారి కుమారుడు **బెజవాడ సీతారామస్వామి** గారి వద్ద నా క్లయింట్లు కొనుగోలు చేయుటకు ఒప్పందం కుదుర్చుకొని యున్నారు.
కావున యావన్మంది లోకులకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్లు కొనుగోలు చేయు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి గురించి ఎవ్వరికైన, ఏ విధమైన క్లెయిములు, ఆక్షేపణలు, హక్కులు ఉన్నయెడల ఈ దిగువ అడ్రసుకు లిఖితపూర్వకముగా తగిన ఆధారములతో వారం రోజులలోపు తెలియ పరచుటకు కోరడమైనది. అట్లు వారం రోజులలోపు ఏ విధమైన ఆక్షేపణలు రానియెడల, షెడ్యూలు దాఖలా ఆస్తిని నిర్వివాద, నిష్పేచీ ఆస్తిగా భావించి నా క్లయింట్లు క్రయ దస్తావేజును పొందెదరు. తదుపరి వచ్చు ఏ విధమైన క్లెయిములు నా క్లయింటును బైండు చేయజాలవు.
షెడ్యూలు: పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సామర్లకోట సబు రిజిస్ట్రారులో చేరిన తిమ్మాపురం గ్రామ పంచాయితీకి చెందిన తిమ్మాపురం గ్రామం తాలూకు సర్వే నెం.358రు దాఖలా య.0.45ట్లులో య.0.25ట్లు లేక 1210 చ॥గ॥లు లేక 1011.68 చ॥మీ॥లు ఖాళీ నివేశన స్థలమునకు హద్దుల వివరం:
తూర్పు: ఉంగరాల వీరవెంకట సత్యనారాయణమ్మ గారి భూమి, **పడమర:** పంట కాలువ, **ఉత్తరం:** లే-అవుట్ స్థలం కొంతమేర, రోడ్డు కొంతమేర, **దక్షిణం:** లే-అవుట్ స్థలం కొంతమేర, రోడ్డు కొంతమేర
సదరు హద్దుల మధ్యస్తమైన 1210 చ॥గ॥లు ఖాళీ నివేశన స్థలము యావత్తు యాజిమెంటు హక్కులు అందలి సర్వం సహా.
K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు), అడ్వకేట్,
డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

ప్రకటన
నా క్లయింట్లు కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ సిటీ, ఎస్.అచ్యుతాపురం, మధురానగర్, గాంధీనగర్, డో.నెం.2-71/1రు కారురుస్తులు కొల్లాబత్తుల సమాధానం గారి కుమారుడు **కొల్లాబత్తుల విజయ కుమార్** మరియు వీరి భార్యన్నూ, గోడి సాలామాన్ రాజు గారి కుమార్తెన్నూ అయిన **గోడి (కొల్లాబత్తుల) సోని** గార్లు నాకు యిచ్చిన సంజాయిషీపై యావన్మంది లోకులకు తెలియజేయునది ఏమనగా,
నా క్లయింట్లు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం గ్రామ కాపురస్తులు బెజవాడ అప్పన్నదొర గారి భార్య **బెజవాడ వెంకటరత్నం,** ది.22-08-2022న ద.నెం.**5971/2022**, (SRO సామర్లకోట) ద్వారా కొనుగోలు చేసిన ఆస్తిని నా క్లయింట్లు కొనుగోలు చేయుటకు ఒక ఒప్పందం కుదుర్చుకొని యున్నారు.
కావున యావన్మంది లోకులకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్లు కొనుగోలు చేయు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి గురించి ఎవ్వరికైన, ఏ విధమైన క్లెయిములు, ఆక్షేపణలు, హక్కులు ఉన్నయెడల ఈ దిగువ అడ్రసుకు లిఖితపూర్వకముగా తగిన ఆధారములతో వారం రోజులలోపు తెలియ పరచుటకు కోరడమైనది. అట్లు వారం రోజులలోపు ఏ విధమైన ఆక్షేపణలు రానియెడల, షెడ్యూలు దాఖలా ఆస్తిని నిర్వివాద, నిష్పేచీ ఆస్తిగా భావించి నా క్లయింట్లు క్రయ దస్తావేజును పొందెదరు. తదుపరి వచ్చు ఏ విధమైన క్లెయిములు నా క్లయింటును బైండు చేయజాలవు.
షెడ్యూలు: పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సామర్లకోట సబు రిజిస్ట్రారులో చేరిన తిమ్మాపురం గ్రామ పంచాయితీకి చెందిన తిమ్మాపురం గ్రామం తాలూకు సర్వే నెం.358రు దాఖలా య.0.45ట్లులో య.0.25ట్లు లేక 1210 చ॥గ॥లలో 138.87 చ॥గ॥లు స్థలము మరియు సర్వే నెం.358రు తాలూకు య.1.03 ట్లున్నూ, సర్వే నెం.355/3, 355/4ర్లులో య.0.72ట్లున్నూ వెరశి య.1.75 ట్లు భూమిన్ని, యితర్లు తాలూకు భూములతో కలిపి యిండ్ల స్థలముగా విభజించి లే-అవుట్ చేయించి సదరు లే-అవుట్ ప్లానును ది డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, హైదరాబాద్ వారిచే ఎల్.పి. నెం.28/1998రుగా అప్రూవల్ కాబడిన లే-అవుట్ ప్లాను దాఖలా ప్లాట్లలో **ప్లాటు నెం.47**రుకు పడమరవైపు గల 245 చ॥గ॥లలో 62.79 చ॥గ॥లు వెరశి ఏకప్రతిగా గల **201.66 చ॥గ॥**లు లేక 168.60 చ॥మీ॥లు ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు, కొల్లల వివరం: **తూర్పు:** అ.55 అం.0లు - బంటుపల్లి కన్నారావు గారి వల్ల క్రయం పొందిన స్థలం, **పడమర:** అ.55 అం.0లు - బెజవాడ సీతారామస్వామి గారి వల్ల క్రయం పొందిన స్థలం, **ఉత్తరం:** 33 అ॥లు వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** అ.33 అం.0లు - బెజవాడ సీతారామస్వామి గారి వల్ల క్రయం పొందిన స్థలం. సదరు హద్దుల మధ్యస్తమైన 201.66 చ॥గ॥లు ఖాళీ నివేశన స్థలము యావత్తు యాజిమెంటు హక్కులు అందలి సర్వం సహా.
K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు), అడ్వకేట్,
డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

ప్రకటన
నా క్లయింట్లు కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ సిటీ, ఎస్.అచ్యుతాపురం, మధురానగర్, గాంధీనగర్, డో.నెం.2-71/1రు కారురుస్తులు కొల్లాబత్తుల సమాధానం గారి కుమారుడు **కొల్లాబత్తుల విజయ కుమార్** మరియు వీరి భార్యన్నూ, గోడి సాలామాన్ రాజు గారి కుమార్తెన్నూ అయిన **గోడి (కొల్లాబత్తుల) సోని** గార్లు నాకు యిచ్చిన సంజాయిషీపై యావన్మంది లోకులకు తెలియజేయునది ఏమనగా,
నా క్లయింట్లు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, కాకరపల్లి గ్రామ కాపురస్తులు బంటుపల్లి (లేటు) చెల్లయ్య గారి కుమారుడు **బంటుపల్లి కన్నారావు,** ది.22-08-2022న ద.నెం.**5970/2022**, (SRO సామర్లకోట) ద్వారా కొనుగోలుచేసిన ఆస్తిని నా క్లయింట్లు కొనుగోలు చేయుటకు ఒక ఒప్పందం కుదుర్చుకొని యున్నారు.
కావున యావన్మంది లోకులకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్లు కొనుగోలు చేయు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి గురించి ఎవ్వరికైన, ఏ విధమైన క్లెయిములు, ఆక్షేపణలు, హక్కులు ఉన్నయెడల ఈ దిగువ అడ్రసుకు లిఖితపూర్వకముగా తగిన ఆధారములతో వారం రోజులలోపు తెలియ పరచుటకు కోరడమైనది. అట్లు వారం రోజులలోపు ఏ విధమైన ఆక్షేపణలు రానియెడల, షెడ్యూలు దాఖలా ఆస్తిని నిర్వివాద, నిష్పేచీ ఆస్తిగా భావించి నా క్లయింట్లు క్రయ దస్తావేజును పొందెదరు. తదుపరి వచ్చు ఏ విధమైన క్లెయిములు నా క్లయింటును బైండు చేయజాలవు.
షెడ్యూలు: పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సామర్లకోట సబు రిజిస్ట్రారులో చేరిన తిమ్మాపురం గ్రామ పంచాయితీకి చెందిన తిమ్మాపురం గ్రామం తాలూకు సర్వే నెం.358రు దాఖలా య.0.45ట్లులో య.0.25ట్లు లేక 1210 చ॥గ॥లలో 129.26 చ॥గ॥లు స్థలము మరియు సర్వే నెం.358రు తాలూకు య.1.03 ట్లున్నూ, సర్వే నెం.355/3, 355/4ర్లులో య.0.72ట్లున్నూ వెరశి య.1.75 ట్లు భూమిన్ని, యితర్లు తాలూకు భూములతో కలిపి యిండ్ల స్థలముగా విభజించి లే-అవుట్ చేయించి సదరు లే-అవుట్ ప్లానును ది డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, హైదరాబాద్ వారిచే ఎల్.పి. నెం.28/1998రుగా అప్రూవల్ కాబడిన లే-అవుట్ ప్లాను దాఖలా ప్లాట్లలో **ప్లాటు నెం.47**రుకు పడమరవైపు గల 245 చ॥గ॥లలో 72.40 చ॥గ॥లు వెరశి ఏకప్రతిగా గల **201.66 చ॥గ॥**లు లేక 168.60 చ॥మీ॥లు ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు, కొల్లల వివరం: **తూర్పు:** అ.55 అం.0లు - బంటుపల్లి నాగమణి గారి వల్ల క్రయం పొందిన స్థలం, **పడమర:** అ.55 అం.0లు - బెజవాడ వెంకటరత్నం గారి వల్ల క్రయం పొందిన స్థలం, **ఉత్తరం:** అ.33 అం.0లు - 33 అ॥లు వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** అ.33 అం.0లు - బెజవాడ సీతారామస్వామి గారి వల్ల క్రయం పొందిన స్థలం. సదరు హద్దుల మధ్యస్తమైన 201.66 చ॥గ॥లు ఖాళీ నివేశన స్థలము యావత్తు యాజిమెంటు హక్కులు అందలి సర్వం సహా. **K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు),** అడ్వకేట్,
డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

ప్రకటన
నా క్లయింట్లు కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ సిటీ, ఎస్.అచ్యుతాపురం, మధురానగర్, గాంధీనగర్, డో.నెం.2-71/1రు కారురుస్తులు కొల్లాబత్తుల సమాధానం గారి కుమారుడు **కొల్లాబత్తుల విజయ కుమార్** మరియు వీరి భార్యన్నూ, గోడి సాలామాన్ రాజు గారి కుమార్తెన్నూ అయిన **గోడి (కొల్లాబత్తుల) సోని** గార్లు నాకు యిచ్చిన సంజాయిషీపై యావన్మంది లోకులకు తెలియజేయునది ఏమనగా,
నా క్లయింట్లు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, కాకరపల్లి గ్రామం, డో.నెం.1-98రు కాపురస్తులు బంటుపల్లి కన్నారావు గారి భార్య **బంటుపల్లి నాగమణి,** ది.22-08-2022న ద.నెం.**5969/2022**, (SRO సామర్లకోట) ద్వారా కొనుగోలు చేసిన ఆస్తిని నా క్లయింట్లు కొనుగోలు చేయుటకు ఒక ఒప్పందం కుదుర్చుకొని యున్నారు.
కావున యావన్మంది లోకులకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్లు కొనుగోలు చేయు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి గురించి ఎవ్వరికైన, ఏ విధమైన క్లెయిములు, ఆక్షేపణలు, హక్కులు ఉన్నయెడల ఈ దిగువ అడ్రసుకు లిఖితపూర్వకముగా తగిన ఆధారములతో వారం రోజులలోపు తెలియ పరచుటకు కోరడమైనది. అట్లు వారం రోజులలోపు ఏ విధమైన ఆక్షేపణలు రానియెడల, షెడ్యూలు దాఖలా ఆస్తిని నిర్వివాద, నిష్పేచీ ఆస్తిగా భావించి నా క్లయింట్లు క్రయ దస్తావేజును పొందెదరు. తదుపరి వచ్చు ఏ విధమైన క్లెయిములు నా క్లయింటును బైండు చేయజాలవు.
షెడ్యూలు: పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సామర్లకోట సబు రిజిస్ట్రారులో చేరిన తిమ్మాపురం గ్రామ పంచాయితీకి చెందిన తిమ్మాపురం గ్రామం తాలూకు సర్వే నెం.358రు దాఖలా య.0.45ట్లులో య.0.25ట్లు లేక 1210 చ॥గ॥లలో 119.17 చ॥గ॥లు స్థలము మరియు సర్వే నెం.358రు తాలూకు య.1.03 ట్లున్నూ, సర్వే నెం.355/3, 355/4ర్లులో య.0.72ట్లున్నూ వెరశి య.1.75 ట్లు భూమిన్ని, యితర్లు తాలూకు భూములతో కలిపి యిండ్ల స్థలముగా విభజించి లే-అవుట్ చేయించి సదరు లే-అవుట్ ప్లానును ది డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, హైదరాబాద్ వారిచే ఎల్.పి. నెం.28/1998రుగా అప్రూవల్ కాబడిన లే-అవుట్ ప్లాను దాఖలా ప్లాట్లలో **ప్లాటు నెం.47**రుకు పడమరవైపు గల 245 చ॥గ॥లలో 82.49 చ॥గ॥లు వెరశి ఏకప్రతిగా గల **201.66 చ॥గ॥లు** లేక 168.60 చ॥మీ॥లు ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు, కొల్లల వివరం: **తూర్పు:** అ.55 అం.0లు - ప్లాటు నెం.47రు స్థలం కొంతమేర, బెజవాడ విఘ్న రామలక్ష్మి గారి వల్ల క్రయం పొందిన స్థలం, **పడమర:** అ.55 అం.0లు - బంటుపల్లి కన్నారావు గారి వల్ల క్రయం పొందిన స్థలం, **ఉత్తరం:** అ.33 అం.0లు - 33 అ॥లు వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** అ.33 అం.0లు - బెజవాడ సీతారామస్వామి గారి వల్ల క్రయం పొందిన స్థలం. సదరు హద్దుల మధ్యస్తమైన 201.66 చ॥గ॥లు ఖాళీ నివేశన స్థలము యావత్తు యాజిమెంటు హక్కులు అందలి సర్వం సహా.
K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు), అడ్వకేట్,
డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

ప్రకటన
నా క్లయింట్లు కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ సిటీ, ఎస్.అచ్యుతాపురం, మధురానగర్, గాంధీనగర్, డో.నెం.2-71/1రు కారురుస్తులు కొల్లాబత్తుల సమాధానం గారి కుమారుడు **కొల్లాబత్తుల విజయ కుమార్** మరియు వీరి భార్యన్నూ, గోడి సాలామాన్ రాజు గారి కుమార్తెన్నూ అయిన **గోడి (కొల్లాబత్తుల) సోని** గార్లు నాకు యిచ్చిన సంజాయిషీపై యావన్మంది లోకులకు తెలియజేయునది ఏమనగా,
నా క్లయింట్లు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం గ్రామం కాపురస్తులు బెజవాడ వీరవెంకట సత్యనారాయణ గారి భార్య **బెజవాడ విఘ్న రామలక్ష్మి,** ది.22-08-2022న ద.నెం.**5972/2022**, (SRO సామర్లకోట) కొనుగోలు చేసిన ఆస్తిని అయి ఉండి సదరు విఘ్న రామలక్ష్మి గారి వద్ద నుండి నా క్లయింట్లు కొనుగోలు చేయుటకు ఒక ఒప్పందం కుదుర్చుకొని యున్నారు.
కావున యావన్మంది లోకులకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్లు కొనుగోలు చేయు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి గురించి ఎవ్వరికైన, ఏ విధమైన క్లెయిములు, ఆక్షేపణలు, హక్కులు ఉన్నయెడల ఈ దిగువ అడ్రసుకు లిఖితపూర్వకముగా తగిన ఆధారములతో వారం రోజులలోపు తెలియ పరచుటకు కోరడమైనది. అట్లు వారం రోజులలోపు ఏ విధమైన ఆక్షేపణలు రానియెడల, షెడ్యూలు దాఖలా ఆస్తిని నిర్వివాద, నిష్పేచీ ఆస్తిగా భావించి నా క్లయింట్లు క్రయ దస్తావేజును పొందెదరు. తదుపరి వచ్చు ఏ విధమైన క్లెయిములు నా క్లయింటును బైండు చేయజాలవు.
షెడ్యూలు: పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సామర్లకోట సబు రిజిస్ట్రారులో చేరిన తిమ్మాపురం గ్రామ పంచాయితీకి చెందిన తిమ్మాపురం గ్రామం తాలూకు సర్వే నెం.358రు దాఖలా య.0.45ట్లులో య.0.25ట్లు లేక 1210 చ॥గ॥లలో 46.66 చ॥గ॥లు స్థలము మరియు సర్వే నెం.358రు తాలూకు య.1.03 ట్లున్నూ, సర్వే నెం.355/3, 355/4ర్లులో య.0.72ట్లున్నూ వెరశి య.1.75 ట్లు భూమిన్ని, యితర్లు తాలూకు భూములతో కలిపి యిండ్ల స్థలముగా విభజించి లే-అవుట్ చేయించి సదరు లే-అవుట్ ప్లానును ది డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, హైదరాబాద్ వారిచే ఎల్.పి. నెం.28/1998రుగా అప్రూవల్ కాబడిన లే-అవుట్ ప్లాను దాఖలా ప్లాట్లలో **ప్లాటు నెం.47**రుకు పడమరవైపు గల 155 చ॥గ॥లు వెరశి ఏకప్రతిగా గల **201.66 చ॥గ॥**లు లేక 168.60 చ॥మీ॥లు ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు, కొల్లల వివరం: **తూర్పు:** అ.55 అం.0లు - ప్లాటు నెం.48రు స్థలం కొంతమేర, యితరుల తాలూకు స్థలం కొంతమేర, **పడమర:** అ.55 అం.0లు - బంటుపల్లి నాగమణి గారి వల్ల క్రయం పొందిన స్థలం, **ఉత్తరం:** అ.33 అం.0లు - 33 అ॥లు వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** అ.33 అం.0లు - బెజవాడ సీతారామస్వామి గారి వల్ల క్రయం పొందిన స్థలం. సదరు హద్దుల మధ్యస్తమైన 201.66 చ॥గ॥లు ఖాళీ నివేశన స్థలము యావత్తు యాజిమెంటు హక్కులు అందలి సర్వం సహా.
K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు), అడ్వకేట్,
డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196